జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 6 సెప్టెంబర్ 2025 | www.prajajyothinews.com

## ఘనంగా గణేష్ నిమజ్జనం

- వినాయకుని లడ్డు వేలంపాటలో 4.61 లక్షలకు దక్కించుకున్న కేవీఎం బ్రదర్స్



4

## తెలంగాణకు ...

# నూతన విద్యా విధానం కావాలి

- ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి
- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి): తెలంగాణకు నూతన విద్య విధానం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ శిల్పకళా వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా వ్యవహారాల సలహాదారులు కే కేశవ రావు,ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు, గౌరవ పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,విద్యాశాఖ సంబంధిత అధికారులు, ప్రముఖులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారి కామెంట్స్..గత ప్రభుత్వం

## బతుకొచ్చినోళ్లకే ప్రజల బాధలు తెలుస్తాయి..

- మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్

వివరాలు 2లో..



## ప్రజలందరికీ మంచి జరగాలి అందరూ సంతోషంగా ఉండాలి

అంబేద్కర్ యూత్ గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు

డిసిపి కి అంబేద్కర్ ఫోటోను బహూకరించి సన్మానించిన రావిరాల అంబేద్కర్ యూత్

వివరాలు 3లో..

మహేశ్వరం, సెప్టెంబర్ 05,(ప్రజా జ్యోతి) ప్రజలందరికీ మంచి జరగాలి అందరూ సంతోషంగా ఉండాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు అన్నారు. గణేష్ ఉత్సవాల భాగంగా గురువారం రాత్రిమహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యం లో నిర్వహించిన గణేష్ ఉత్సవాల



# రైతుల ఆందోళన రీజినల్ రింగ్ రోడ్డు మార్చండి

## - ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ ఆర్ ఆర్ ఏర్పాటుకు ప్రయత్నాలు
## - ప్రముఖ ఫార్మా కంపెనీ మేలు కోసం
## - పేద రైతులం భూములు కోల్పోయే ప్రమాదం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి,** ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డుతో వ్యవసాయం పంటలు సాగు చేసుకునే భూములు ధ్వంసం అవుతున్నాయి. వేలాది మంది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రభుత్వం స్పందించి రీజినల్ రింగ్ రోడ్డు మార్గాన్ని మార్చాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనీలో శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు నడికుడి అంజయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం అలైన్ మెంట్ సక్రమంగా చేయడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారన్నారు. భవిష్యత్తు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా వ్యవస్థను మెరుగు కోసం విశాలమైన రోడ్డు ఏర్పాటు చేయాలి, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పి, కేవలం 25- 30కిలోమీటర్ల పరిధిలోపట ఉన్న గ్రామాల మీదుగా రోడ్డు వేయడం సరికాదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ప్రముఖ ఫార్మా కంపెనీల మేలు కోసం, అట్టి కంపెనీల భూములను కాపాడడానికి చిన్న, సన్నకారు రైతుల ప్రాణాలు అన్యాయంగా తీస్తారా అని ప్రశ్నించారు. యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో నిబంధనలకు విరుద్ధంగా రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించారని ఆరోపించారు. ఈ చర్య పూర్తి అన్యాయం అని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణం కు అలైన్ మెంట్ క్రాసింగ్ చేయటం కారణనంగా తమ ప్రాంతంలోని అమాయక రైతుల సారవంతమైన భూములు, చెరువులు, కుంటలు కనుమరుగై, వ్యవసాయం పూర్తిగా దెబ్బతినే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల జీవనాధారంగా పంటలు సాగు చేసుకుంటున్నాం, ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని, పోరాటం చేసి మా భూములు కాపాడుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఎక్కడైనా భూసేకరణ జరిగితే అమాయక పేద రైతులు కోల్పేయే పరిస్థితులు ఉన్నాయి. దీంతో పేద రైతులే నష్టాల పాలై బలవుతున్నారని, ధనవంతులు మాత్రం భూములు కోల్పోవడం లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులు రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్త పరిచారు. ప్రభుత్వ భూములు అధికంగా ఉన్న ప్రాంతాల మీదుగా రోడ్డు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తమ భూములను ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన సమాధానం చెప్పకుండా, రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మార్గం కోసం చేస్తూ తప్పుడు అలైన్ మెంట్ ప్రతిపాదనను మానవతా దృక్పథంతో మార్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పుట్టపాక, సర్వేల్ తో పాటు వివిధ పరిసర గ్రామాలకు చెందిన అన్యాయం గా భూములు కోల్పోయే బాధిత రైతులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకొచ్చినోళ్లకే ప్రజల బాధలు తెలుస్తాయి..

## - మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** బతుకొచ్చినోళ్ళకు ప్రజల బాధలు ఏం తెలుస్తాయని కొంతమంది వ్యాఖ్యానిస్తుండడం సరికాదని,అసలు బతకొచ్చినోళ్లకే ప్రజల బాధలు అన్నివిధాల తెలుస్తాయని,ఆ సమస్యల వెంటపడి మరీ సమస్యల పరిష్కారానికి పోరాడతారని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని భక్తుల ఆహ్వానం మేరకు ఎంపి సందర్శించి అసోసియేషన్ సభ్యులకు,ప్రజలకు వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదంగా హైడ్రా వచ్చిన తర్వాత జరిగిన పరిణామాల గురించి మాట్లాడారు.ఎన్ని హైడ్రాలు వచ్చినా పేదప్రజల పక్షాన తాను ఉన్నానని బరోసా ఇచ్చారు.బతుకు జీవుడా అంటు నగరాన్ని నమ్ముకుని ఎంతోమంది నిరుపేదలు పొట్ట చేత పట్టుకుని వచ్చి ఉన్నదాంట్లో డబ్బులు కూడ బెట్టుకుని ఓ చిన్న ఇల్లు నిర్మించుకుంటే వాటిని హైడ్రా పేరుతో కూల్చేస్తామంటే తాను 24గంటలు పేదల పక్షానే ఉండి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానని తెలిపారు.హైదరాబాద్ కు అందరు బతకడానికి వచ్చిన వారేనని,అదేవిధంగా తాను కూడా బతికేందుకు వచ్చి స్థిరపడ్డ వాడినే అని అన్నారు.అంతమాత్రాన ప్రజల సమస్యలు తెలియవని,ప్రజల సమస్యల కోసం పోరాడరని వ్యాఖ్యానిస్తున్న వారికి త్వరలో బుద్ధి చెబుతామని తెలిపారు.అదేవిదంగా సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి మాట్లాడుతు ఆ రోజు హైడ్రా నోటీసులు ఇచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని మొట్టమొదట సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా పేద ప్రజలను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తే నీ ప్రభుత్వ భరతం పడతానని సవాల్ చేసి ఇక్కడి ప్రజలకు భరోసా కల్పించిన వ్యక్తి మన ఎంపి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సివిల్ అయింది నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి,భానుక మల్లికార్జున్,డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్,రాజముత్తుల,వి రఘు,సాయి,రమేష్,శ్యామ్ సుందర్,హర్జీత్ సింగ్,హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోచయ్య,రమేష్ గౌడ్,రవి,మల్లేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రాణా ప్రతాప్ యువసేన గణేష్ నిమజ్జనం.

**సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)**న్యూ బోయినపల్లి విద్యా గణపతి ఆలయ ఆవరణలో నవరాత్ర ులు పూజలందుకున్న గణనాధుడు శామిర్ పేట్ చెరువులో నిమజ్జనానికి తరలి వెళ్ళాడు.మండపం నుండి పూణే బ్యాండ్ దరువులు,కరీంనగర్ కోలాటం బృందం కోలాటం నృత్యాలు,విజయవాడకు చెందిన జానపద బృందం ఫోక్ డ్యాన్స్,నగరానికి చెందిన బ్యాండ్ మేళతాళాలతో చిన్నారులు,యువత,సీనియర్,సిటిజన్ ల తీన్మార్ డ్యాన్స్ లతో నిమజ్జనం ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది.మండపం నుండి బోయినపల్లి చౌరస్తా,చిన్నతోకట్ట,ఏడుగుళ్ళు,పెద్దతోకట్ట,బాపూజీనగర్ నుండి కొనసాగి శామీర్ పేట్ చెరువు వరకు వెళ్లి నిమజ్జనం చేసారు.నిమజ్జనం కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సామల రాఘవరెడ్డి,ఎయిర్ లైన్స్ మోహన్ కుమార్,దుర్గయ్య,ప్రేమ్ ముదిరాజ్,గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు ముకేశ్,క్రాంతి,మైనారిటీ నాయకులు షకీబ్,సీరాజ్,సులేమాన్,వాయునగర్,సంచార పూరి,కృష్ణారెడ్డి,జయానగర్,నూతన్ కాలనీల ప్రతినిధులు,వివిధ బస్తి సంక్షేమ సంఘ ప్రతినిధులు,మహిళలు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

**1లక్ష15వేలకు లడ్డు సొంతం చేసుకున్న భక్తుడు.** న్యూ బోయినపల్లి పెద్దతోకట్టకు చెందిన వడ్ల తేజు 1లక్ష 15వేలకు రాణా ప్రతాప్ యువసేన గణేష్ లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.



# ప్రొ.కోదండరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్యామల



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి ( టీజేఎస్) పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ కన్వీనర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్యామల శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరాం పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తుతున్న ఎగసిపడేలా ఉద్యమానికి ఒక ఊపు తీసుకొచ్చి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

# వెంకట రమణ హిల్స్ కాలోని లో లడ్డు ను కైవసం చేసుకున్న రఘుపతి సింహాచలం దంపతులు

## - ఆట పాటలతో గణేష్ నిమజ్జనం



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మెడ్ పల్లి వెంకట రమణ హిల్స్ కాలో ని లో పోచమ్మ ఆలయం వద్ద గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవం గా జరుపుకున్నారు,మొట్ట మొదలు ఉట్టి, ఆటలు సంకృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఏడు రోజుల నుండి పూజలందుకున్న గణేష్ లడ్డు, కండువా, వేలం పాట లో రఘుపతి సింహాచలం దంపతులు 3 లక్షల 40వేల 116రూపాయల తో కైవసం చేసుకోగా, గణేష్ రెడ్డి దంపతులు 60వేల రూపాయల తో కండువా ను స్వంతం చేసుకున్నారు,ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కే, వి గౌడ్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో అమ్మవారి దేవాలయం నిర్మించుకున్నాం, నవరాత్రి గణపతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నాం, ప్రతీ ఒక్కరు భక్తి శారద్దలతో పూజలు అవలంబించు కోవాలన్నారు,

# ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ శర్మ
## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు
## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



**యాచారం, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ శర్మ మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని తక్షణమే పిఆర్సిని అమలు చేయాలని ఉద్యోగులకు ఈహెచ్ఎస్ ను ఎలాంటి షరతులు లేకుండా అన్ని ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్లో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఏదుల ధనరాజ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 5 డీఏ లను తక్షణమే విడుదల చేయాలని ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను ఉదృతం చేస్తామని తెలిపారు. జిల్లా ట్రెజరర్ డాక్టర్ పరాచి జగన్నాథ్, జిల్లా కార్యదర్శి పెరిక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీనార్ ప్యాలెస్ ప్రారంభం



**ఘట్ కేసర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పిర్యాది గూడ లో మీనార్ టీ ప్యాలెస్ ను మాజీ కార్పొరే టర్ చంద్రారెడ్డి లంచానంగా ప్రారంభించారు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచి పెట్టారు, ఈ సందర్బంగా ప్యాలెస్ యజమాని ఇప్పకాయల రమేష్ మాట్లాడుతూ పిర్యాది గూడ లో ప్రారంభించిన మీనార్ ప్యాలెస్ లో నాణ్యమైన ఆహార వస్తువులు, లడ్డు పేడ, బొంది, టిఫిన్, చాయ్ వినియోగ దారులకు అందుబాటులో ఉంటాయన్నారు,శంకర్, రాజు, రామ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# టకార బస్తీలో వినాయకునికి పూజలు చేసిన రాహుల్ సిప్లీగంజ్



**సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** సుప్రసిద్ధ సినీ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మోండా మార్కెట్ టకరా బస్తీలో అశోక్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మండపం నిర్వాహకులు,సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా రాహుల్ సిప్లి గంజ్ కు ఎమ్మెల్యే,యువ నేత కిషోర్ కుమార్ గౌడ్,నాయకులు,కుటుంబ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ రాధా కాలనీలో గణేష్ నిమజ్జనం

**-వినాయకుని లడ్డు వేలంపాటలో 6 లక్షలకు దక్కించుకున్న విజయ్ సేనా రెడ్డి**

**- గణనాథుని 2వ లడ్డు వేలం పాటలో 3.10 లక్షలకు దక్కించుకున్న శ్రీవాణి పెంటారెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ రాధా కాలనీలో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది, గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు ఎప్పటికప్పుడు మండప నిర్వాహకులు పాటించారు. రాధా కాలనీ అసోసియేషన్ మెంబర్స్ ఏర్పాటు చేసిన గణేష్ గణనాధుని పూజలు అందుకున్న లడ్డు వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో విజయ్ సేన రెడ్డి 6 లక్షలకు దక్కించుకున్నారు. గణనాథుని 2వ లడ్డు వేలం పాటలో 3. 10 లక్షలకు శ్రీవాణి పెంటారెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, రాధా కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 1 లక్ష 70 వేలకు లడ్డు స్వంతం చేసుకున్న భక్తుడు

**సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా భక్తులు గణపతి నిమజ్జనోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారు. బస్తీల్లో,కాలనీలలో,గల్లీ గల్లీలో భక్తులు గణపతి విగ్రహాలను ప్రతిష్టించి గత 9రోజుల పాటు వినాయక నవరాత్రుల ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించుకున్నారు. దీంతో ఎక్కడ చూసిన గణపయ్య విగ్రహాల నిమజ్జనం కోలాహాలం భక్తులను కనువిందు చేసింది. అదేవిధంగా నిమజ్జోత్సవాలను పురస్కరించుకొని గణపతి దేవుని వద్ద 9రోజులు పెట్టిన లడ్డులకు ప్రత్యేక పూజలు అందడంతో అలాంటి లడ్డులను లక్షల రూపాయలు వెచ్చించి వేలం పాటలలో భక్తులు దక్కించుకుంటున్నారు. బోయినపల్లి ప్రాంతంలోని మర్రి రాంరెడ్డి కాలనీ అసోసియేషన్ అద్వర్యం జరిగిన లడ్డు వేలం పాటలో 1లక్ష 70వేల రూపాయలకు అదే కాలనీకి చెందిన కిషన్ రెడ్డి అనే భక్తుడు స్వంతం చేసుకున్నాడు. అయితే గతంలో ఎన్నడు లేనివిధంగా బోయినపల్లి ప్రాంతంలో ఈ లడ్డు కె అత్యధికంగా ధర పలకడం విశేషం. ఈ లడ్డు వేలం పాటలో పోటీ ఎక్కువగా కనిపించినా చివరికి కిషన్ రెడ్డి స్వంతం చేసుకున్నారు. ఈ సందర్బంగా భక్తులు మల్యాద్రి అద్వర్యంలో కాలనీ ప్రతినిధులు సంపత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,నానక్ సింగ్ లు వేలంపాటదారునికి భాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా లడ్డును అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్బంగా ఆయన మాట్లాడుతు తాను కైవసం చేసుకున్న లడ్డు కు పూజలు నిర్వహించి నిరు పేదలకు,విద్యార్థులకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పంచి పెట్టి మిగిలి లడ్డు తన బంధువులకు స్నేహితులకు కాలనీలోని అన్ని కుటుంబాలకు పంచిపెడతానని తెలిపారు. అయితే లడ్డు వేలం పాట ద్వారా వచ్చిన డబ్బులను కాలనీ అభివృద్ధికి ఆలయాల నిర్మాణాలకు ఉపయోగిస్తామని కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి

**-ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి**

**-విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి**

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** తెలంగాణకు నూతన విద్య విధానం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ శిల్పకళా వేదికలో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా వ్యవహారాల సలహాదారులు కే కేశవ రావు,ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు, గౌరవ పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,విద్యాశాఖ సంబంధిత అధికారులు, ప్రముఖులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారి కామెంట్స్..గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వలన మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూతపడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్లు గత పది ఏళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం గారు ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజలందరికీ మంచి జరగాలి అందరూ సంతోషంగా ఉండాలి

**అంబేద్కర్ యూత్ గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు**

**డిసిపి కి అంబేద్కర్ ఫోటోను బహూకరించి సన్మానించిన రావిరాల అంబేద్కర్ యూత్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి)** ప్రజలందరికీ మంచి జరగాలి అందరూ సంతోషంగా ఉండాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఏసిపి రాజు అన్నారు. గణేష్ ఉత్సవాల భాగంగా గురువారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల భాగంగా గణేష్ ని దర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఘనంగా ఆహ్వానించి వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిస్టిని రియల్టర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డీసీపీ సునీతా రెడ్డి ,ఏసిపి రాజు కు అంబేద్కర్ యూత్ సభ్యులు అంబేద్కర్ ఫోటో ను బహూకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఆలేటి బాబయ్య , గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కోటగళ్ల రాజ్ కుమార్,సభ్యులు జంగయ్య ,భాస్కర్ ,యాదయ్య , రాజ్ కుమార్,ధన్ రాజ్ ,అనిల్ , బాల్ రాజ్ ,రంజిత్ కుమార్ , అర్జున్ ,యాదయ్య పలువురు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

## -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి



**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ.. నిజాం సర్కార్ రాక్షస పాలన నుంచి ప్రజలను విముక్తి చేయడం కోసం నాడు కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఈ పోరాటంలో దాదాపు 4500 మంది తెలంగాణ రైతులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఈ పోరాటం ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్రంలోని భూస్వామ్య వ్యవస్థకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిందని తెలిపారు. నిజాం పాలనను అంతం చేసి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడానికి ఈ పోరాటం దారితీసిందని భూస్వాముల దోపిడీని నిలిపి రైతుల హక్కులను కొంతమేరకైనా పరిరక్షించారని ఈ పోరాట స్ఫూర్తితోనే ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాదులోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ముగింపు సభ ఉంటుందని ఈ సభకు పార్టీ శ్రేణులు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శంషాబాద్ మండలం నర్కుడలో ఘనంగా గణేష్ నిమజ్జనం

## -వినాయకుని లడ్డు వేలంపాటలో 4.61 లక్షలకు దక్కించుకున్న కేవిఎం బ్రదర్స్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది, గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టిసారించి ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు ఎప్పటికప్పుడు మండప నిర్వాహకులు పాటించారు. నర్కుడలోని ముదిరాజ్ సంఘం అసోసియేషన్ మెంబర్స్ ఏర్పాటు చేసిన గణేష్ గణనాథుని పూజలు అందుకున్న లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నర్కుడకు చెందిన కేవిఎం బ్రదర్స్ ( కనకమామిడి బిక్షపతి ముదిరాజ్) 4 లక్షల 61 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథుని లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం జరుగుతుందన్నారు. లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం వల్ల వ్యాపారం పరంగా వ్యవసాయం పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నామని, ఆ గణనాథుని ఆశీర్వాదంతోనే మా కుటుంబ సభ్యులందరము సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కనకమామిడి బిక్షపతి, కనకమామిడి విష్ణు, కనకమామిడి కిట్టు, కనకమామిడి శ్రీశైలం, కనకమామిడి రాము, కనకమామిడి ప్రశాంత్, నీరటీ రాజు ముదిరాజ్, నీరటీ శేఖర్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్,ముదిరాజ్ సంఘం సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆనంద్,విరేష్, శ్రీనివాస్, శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** ప్రతిపాదించిన ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్డు)తో వ్యవసాయం పంటలు సాగు చేసుకునే భూములు ధ్వంసం అవుతున్నాయి. వేలాది మంది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రభుత్వం స్పందించి రీజినల్ రింగ్ రోడ్డు మార్గాన్ని మార్చాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనీలో శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు నడికుడి అంజయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం అలైన్ మెంట్ సక్రమంగా చేయడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారన్నారు. భవిష్యత్తు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా వ్యవస్థను మెరుగు కోసం విశాలమైన రోడ్డు ఏర్పాటు చేయాలి, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పి, కేవలం 25- 30కిలోమీటర్ల పరిధిలోపట ఉన్న గ్రామాల మీదుగా రోడ్డు వేయడం సరికాదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ప్రముఖ ఫార్మా కంపెనీల మేలు కోసం, అట్టి కంపెనీల భూములను కాపాడడానికి చిన్న, సన్నకారు రైతుల ప్రాణాలు అన్యాయంగా తీస్తారా? అని ప్రశ్నించారు. యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో నిబంధనలకు విరుద్ధంగా రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించారని ఆరోపించారు. ఈ చర్య పూర్తి అన్యాయం అని స్పష్టం చేశారు. రైతుల సారవంతమైన భూరైతుల జీవనాధారంగా పంటలు సాగు చేసుకుంటున్నాం, ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని, పోరాటం చేసి మా భూములు కాపాడుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఎక్కడైనా భూసేకరణ జరిగితే అమాయక పేద రైతులు కోల్పేయే పరిస్థితులు ఉన్నాయి. దీంతో పేద రైతులే నష్టాల పాలై బలవుతున్నారని, ధనవంతులు మాత్రం భూములు కోల్పోవడం లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులు రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్త పరిచారు. సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధుఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మార్గం కోసం చేస్తూ తప్పుడు అలైన్ మెంట్ ప్రతిపాదనను మానవతా దృక్పథంతో మార్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పుట్టపాక, సర్వేల్ తో పాటు వివిధ పరిసర గ్రామాలకు చెందిన అన్యాయం గా భూములు కోల్పోయే బాధిత రైతులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు వేలం పాటలో ప్రధమ లడ్డును కైవసం చేసుకున్న హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ జటావత్ రవి నాయక్

## - లడ్డు వేలం పాటలో ద్వితీయ లడ్డును కైవాసం చేసుకున్న హర్షగూడ మాజీ వార్డ్ సభ్యులు జరుపుల రాజు నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ హర్షగూడ గ్రామంలో నేస్తం యూత్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయకుల ఉత్సవాలు భాగంగా వినాయకుల నవరాత్రులలో పూజలు అందుకున్న లడ్డు ను వేలం పాటలో పోటీపడి ప్రధమ లడ్డును హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ జటావత్ రవి నాయక్ లక్షా పదివేల ఒక రూపాయికి 110001- రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది. ద్వితీయ లడ్డు గ్రహీత హర్షగూడ మాజీ వార్డ్ సభ్యులు జరుపుల రాజు నాయక్ జరుపుల హరియా 55 వేల ఒక్క రూపాయికి కైవసం చేసుకోవడం జరిగింది. వారి వారి కుటుంబం పైన ఆ విఘ్నేశ్వర స్వామి వారి ఆశీస్సులు, దీవెనలు, ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ గణేష్ లడ్డు దక్కించుకున్న వర్దెల్లి బాపూరావు



**హైదరాబాద్** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం కావడంతో లడ్డూ వేలంపాట జరిగింది. చాలామంది లడ్డును కైవసం చేసుకోవడానికి పోటీ పడడంతో ఈ వేలంపాట హెూరా హెూరీ గా సాగింది. చివరికి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు వర్దెల్లి బాపూరావు రూ. 40 వేలకు లడ్డును సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా బాపూరావు మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ గణేష్ లడ్డు ను దక్కించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. గణేష్ ని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ లు బాపూరావును శాలువాతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉద్యోగులు సిబ్బంది, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మురారిపల్లి లో గణనాథుడి లడ్డు రూ. 1.45లక్షలు



**శామీర్ పేట్,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**మురారిపల్లి రవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి పూజలు నిర్వహించి చివరి రోజు లడ్డు వేలం పాట వేశారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో గణేశుని లడ్డూ భారి ధర పలికింది. వేలం పాటలో లడ్డు రూ. 1.45లక్షలు భూమి రెడ్డి చిన్న బాల్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి లడ్డును వారికి అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా వుండాలని ఆ దేవునికి పూజలు నిర్వహించడం జరిగిందనీ మండపం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కుటుంబ సభ్యులు,భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తేలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలో వినాయకుడి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ పరిధిలోని మిధానీ కాలనీ, వనస్థలిపురం, హైకోర్టు కాలనీ, బీడీఎల్ సాయి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, పద్మావతి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, లక్ష్మీ ప్రియ కాలనీ, డిఫెన్స్ కాలనీ, సిద్ధి వినాయక కాలనీ, కాసుబాగ్, రంగనాయకుల గుట్ట, బంజారా కాలనీలో గణేష్ మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కళ్లెం నవజీవన్ రెడ్డి అక్కడకు వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అ-ర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. పలుచోట్ల ఆయన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. గణేష్ మండపాల వద్దకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం సంతోషంగా ఉందన్నారు. గణేష్ మండపానికి విచ్చేసిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వహకులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే శాంతియుత సమాజం

### ఏసీపీ కేపీవి రాజు

### భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు

**యాచారం, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఏసీపీ కేపీవి రాజు అన్నారు. గణనాథుడి నవరాత్రోత్స వాల్లో భాగంగా శుక్రవారం మాల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కాలనీలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద నిర్వాహకులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఏసీపీ పాల్గొన్నారు. పండుగలతో ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం సంతరించుకోవాలన్నారు. పండుగలు ప్రజల్లో స్నేహం, ఐక్యత పెంపొందించాలని ఆకాంక్షించారు. నిమజ్జనం వరకు ప్రజలంతా గణనాథుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే శాం తియుత సమాజం నెలకొంటుందని అన్నారు. ప్రజలందరికీ సుఖశాంతులు ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు, ఇందిరమ్మ కాలనీ వాసులు, భగత్ సింగ్ యూత్ సభ్యులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయక మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు శుక్రవారం వీకర్ సెక్షన్ కాలనీ, శివ బాలాజీ నగర్,వార్డు నెంబర్ 19 తో పాటుగా పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, గణపయ్య నిమజ్జనోత్సవం కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశిస్సులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు పండుగలలో వినాయక చవితి పండుగ ముందుగా వస్తుందని, గణాలకు అధిపతి అయిన గణనాథుడిని పూజిస్తే అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు లభిస్తాయన్నారు. గణేష్ మండపానికి విచ్చేసే భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళా భక్తులు భారీ సంఖ్యలో రావడం జరిగిందని దీంతో ఇక్కడ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అన్నారు. గణపయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించడం



అభినందనీయమన్నారు. పండుగలు ప్రజల మధ్య బంధాలను చేరువ చేస్తాయన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు.

# ఉత్తమ సమాజానికి ఉపాధ్యాయుల పాత్రే కీలకం

**- చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్**

**- ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి**



**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):** ఉత్తమ సమాజానికి విద్యార్థులు ముఖ్యమని అయితే వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినీలకు నోట్ బుక్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ..భావి తరాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత విలువైనదన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే అన్నారు. వారు చదువుతోపాటు మంచి విలువలను కూడా నేర్పిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితంలో చేరేది కాదన్నారు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగుతుందని వివరించారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. మన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజు అని వెల్లడించారు. చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతులోనే ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని అభివర్ణించారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పి ఉత్తమమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి అందించాలని కోరారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య ప్లేగ్రౌండ్ లేదని తెలిపారు. త్వరలోనే మంచినీటి సమస్యను ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చిల్డ్రన్స్ పార్కును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధకృష్ణన్ సేవలు -చిరస్మరణీయం

**మేడ్చల్, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):** సర్వేపల్లి రాధకృష్ణన్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తమిళనాడులోని ఒక బ్రాహ్మణుడి కుటుంబంలో జన్మించిన రాధకృష్ణన్ ఒక తత్త్వవేత్త అని అన్నారు. ఉపాధ్యాయులుగా ఉండి భరత దేశానికి రెండవ రాష్ట్రపతిగా ఎంపికయ్యారన్నారు. మొదట్లో పూజారి అవ్వాలనుకున్న ఆయన ఆర్థిక ఇబ్బందుల వలన తత్వశాస్త్రంలోకి మళ్ళారని తెలిపారు. ఆయన అనేక విద్యా సంస్థలలో భోదిస్తూ తత్వశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు విక్రంరెడ్డి, అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు హంసకృష్ణ గౌడ్, దొడ్ల మల్లికార్జున్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి**

**- మల్కాపూర్ లో మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపిన నేతలు**

**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డ్ మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్య నెలకొందని స్థానికులు తెలపడంతో సొంత నిధులతో కొత్తగా బోరు వేయించారు. మైనార్టీ బస్తి ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా బస్తీ వాసులు మోటార్ ఆన్ చేసి నీటి సరఫరాను ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి సహకారాలు అందిస్తామని దేవర వెంకటరెడ్డి శైలజ ఆగిరెడ్డి తెలిపారు. బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషిచేసిన పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ శైలజ హాగిరెడ్డి లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, మకుదుం, ఇక్రమ్, జాఫర్ ఉమర్ యూసుఫ్ మదర్ జమీల్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తాన్ పల్లి లో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు

## -ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని వేలం పాటలో 1,60 లక్షలకు కైవసం చేసుకున్న యాటకారి హరిచంద్ర ముదిరాజ్

## -అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో గణనాధుని లడ్డు వేలం పాటలో 1,02 లక్షలకు కైవసం చేసుకున్న దండు శివకుమార్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి శుక్రవారం గణనాథుని లడ్డు వేలం పాటలో యువకులు పోటా పోటీగా విరిగి ఆ గణనాథుని లడ్డును వేలంపాటలో యువకులు దక్కించుకున్నారు. సుల్తాన్ పల్లి గ్రామంలో ప్రగతి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు ప్రసాదం వేలపాటలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన యాటకారి హరిచంద్ర ముదిరాజ్ 1,60,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు.. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన దండు శివకుమార్ 1లక్షల 2 వేల రూపాయలకు వేలం పాటలో లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డు కైవం చేసుకున్న యువకులు మాట్లాడుతూ తొమ్మిది రోజులు ఎంతో నిష్టతో పూజలు అందుకున్న గణనాథుని ప్రసాదం లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. లడ్డు కైవసం చేసుకోవడం వల్ల ఆ గణనాథుని ఆశీస్సులు తమపై తమ కుటుంబం పై నిరంతరం ఉండాలని కోరుకుంటున్నామన్నారు. స్వామివారి ఆశీస్సులతో మేమంతా ఎంతో సుఖసంతోషాలతో ఉంటామని, అదేవిధంగా గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన యువకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శునకాలకు రేబిస్ టీకాలు




**మేడ్చల్, సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి)** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీసి కమ్యూనిటీ హాలులో శుక్రవారం యాంటీ రేబిస్ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, బ్లూ క్రాస్ బృందంతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ చంద్ర మోహన్, వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్స్, ఆసుపత్రి సిబ్బందీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా గణేష్ శోభ యాత్ర

## వేలంపాటలో లడ్డు ప్రసాదం మొయినాబాద్ మండల్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బుల్లెట్ పాండు 1 లక్ష 20 వేల కి దక్కించుకున్నాడు



**మొయినాబాద్: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో హనుమంతుని దేవాలయం వినాయకుని శోబయాత్ర అంగరంగ వైభవంగా గురువారం సాయంత్రం జరిగింది, పోరా హెూరీ లడ్డు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన మొయినాబాద్ మండల్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బుల్లెట్ పాండు,1 లక్ష ఇరవై వేలకు లడ్డు ప్రసాదం ప్రసాదాన్నికైవాసం చేసుకున్నాడు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్ వల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పట్నం రాం రెడ్డి, ఉపసర్పంచ్ మాధవరెడ్డి, బిక్షపతి, రాఘవులు, అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇంద్రపాటి సత్యనారాయణ, గ్రామ గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా గణనాధుల నిమజ్జనం

## - గణనాధుల నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు యువకులు







**చేవెళ్ల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమర్జనం సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ పోచమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డు వేలం పాటలో కొజ్జంకి దుర్గాప్రసాద్ 1 లక్ష 1 రూపాయికి దక్కించుకున్నాడు. అంబేద్కర్ నగర్ కాలనీ విశ్వేశ్వరుని లడ్డు ప్రసాదాన్ని న్యాయవాది బ్యాగరి రామకృష్ణ బ్రదర్స్ 1 లక్ష 55 వేలకు దక్కించుకున్నారు. చంద్రరెడ్డి నగర్ లో పనిందర్ గౌడ్ అన్నదానం నిర్వహించారు పాల్గొని 47 501 రూపాయలకు కావలి భార్గవ్ తో కలిసి తీసుకున్నారు. భగత్ సింగ్ కాలనీ గణపతి మహా ప్రసాదాన్ని బుగ్గన్నోళ్ల నర్సింలు లక్ష 12, వేల ఒక్క రూపాయికి కైవసం చేసుకున్నారు. రజక నగర్ మహా గణపతి లడ్డు ప్రసాదాన్ని మిత్ర సేన గ్రూప్ సభ్యులు 3 లక్షల50 వేలకు కైవసం చేసుకున్నారు. మల్లికార్జున కాలనీ వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని రెండు లక్షల 65 వేల ఒక రూపాయికి శేఖర్ యాదవ్ గ్రూప్ సభ్యులు కైవసం చేసుకున్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ వినాయక లడ్డు ప్రసాద్ అని కె ఎస్ ఆర్ గ్రూప్ సభ్యులు 3 లక్షలకు దక్కించుకున్నారు. ఇబ్రహీంపల్లి వార్డులో మొదటి లడ్డును 49, 999 ఎన్ను రేవంత్ రెడ్డి రెండవ లడ్డును 31 వేలకు రాజేంద్ర గౌడ్ కైవసం చేసుకున్నారు. అంగడి బజార్ లడ్డు వేలం పాటలో తలారి ప్రకాష్ బ్యాగరీ శ్రీనివాస్ మధ్య పోటీ జరగగా 30 వేలకు బ్యాగ్రరీ శ్రీనివాస్ కైవసం చేసుకున్నారు. లడ్డు వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వారి కుటుంబ సభ్యులపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆయా ఉత్సవాల కమిటీ సభ్యులు కోరారు. అనంతరం గణనాధులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి చేవెళ్ల పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోతారంలో రూ. 1.9లక్షలు పలికిన గణేశుడి లడ్డు



**శామీర్ పేట్, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** : మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పోతారం హనువ రాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి పూజలు నిర్వహించి చివరి రోజు లడ్డు వేలం పాట వేశారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో గణేశుని లడ్డూ భారి ధర పలికింది. వేలం పాటలో లడ్డు రూ. 1.9 లక్షలకు భాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి లడ్డును వారికి అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా వుండాలని ఆ దేవునికి పూజలు నిర్వహించడం జరిగిందనీ మండపం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తేలిపారు.

# కొందుర్గ్ మండల కేంద్రం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆవరణలో గణేష్ నిమజ్జనం

**- కార్యక్రమానికి హాజరైన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**

**షాబాద్ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి)** కొందుర్గ మండల కేంద్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఈరోజు గణేష్ లడ్డు వేలం పాట మరియు నిమజ్జన కార్యక్రమానికి హాజరైన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గారు మరియు గ్రామ పెద్దలు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావాలి ఆదిలక్ష్మి యాదయ్య, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జగ్గమొల్ల గోపాల్, ఈసారి సత్యనారాయణ, కొమరబండ శ్రీశైలం, జగమొల్ల శరత్,తీగల్లపల్లి గోపాల్, కావాలి ప్రవీణ్, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు..



# గురు శిష్యుల బంధం సమాజానికి దిక్సూచి

**-ప్రముఖ విద్యావేత్త, విద్యాశ్రీ హైస్కూల్ డైరెక్టర్ శ్యామ్ వేరా**
**-విద్యాశ్రీ హైస్కూల్, శ్లోక స్కూల్ లలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు**









**హైదరాబాద్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** గురువు–శిష్యుల సంబంధం సమాజానికి దిక్సూచి అని ప్రముఖ విద్యావేత్త, విద్యాశ్రీ హైస్కూల్ డైరెక్టర్ శ్యామ్ వేరా అన్నారు. శుక్రవారం జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డైరెక్టర్ శ్యామ్ వేరా, కరస్పాండెంట్ ప్రిన్సిపల్ సునీతాశ్యామ్ లతో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సమాజంలో భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువు దైవంతో సమానమని ప్రముఖ విద్యావేత్త, శ్లోక స్కూల్ ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలను జియాగూడలోని శ్లోక స్కూల్లో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణల్లో తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి గురువుల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యాబోధనలో గురువులకు స్వేచ్ఛ, గౌరవాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనా, తల్లిదండ్రులపైనా, విద్యార్థులపైనా ఉందన్నారు. గురుపూజ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిట్ల శ్రీనివాస్ రెడ్డితో పాటు శ్లోక స్కూల్ డైరెక్టర్లు రతన్ ప్రకాశ్ జైస్వాల్, తిరుమలరావు, బి.అన్వేష్, ట్రెస్మా సంస్థ అధ్యక్షుడు బి.గాలయ్య, వైస్ ప్రిన్సిపల్ అమిత తదితరులు కలిసి స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వర్ తో పాటు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అదరహో అనిపించాయి.

# ఐఎస్‌బీలో మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభం




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ఈ రోజు ఐఎస్‌బీ హైదరాబాద్ క్యాంపస్‌లో మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ఆధునిక సెంటర్ ద్వారా ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, లీడర్‌షిప్ ప్రోగ్రామ్స్ మరియు అకాడెమియా–ఇండస్ట్రీల మధ్య సంబంధాలను మరింత బలపరచనుంది. ఈ సెంటర్ స్థాపనకు మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ నుండి రూ.100 కోట్ల విరాళం లభించడం ఒక మైలురాయిగా నిలిచింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ మోతీలాల్ ఓస్వాల్, ఐఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు మరియు డీన్ ప్రొఫెసర్ మదన్ పిళ్ళుట్ల పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ: "ఐఎస్‌బీ కేవలం ఒక విద్యాసంస్థ కాదు, తెలంగాణకు వ్యూహాత్మక భాగస్వామి. పాలసీ రూపకల్పనలో పరిశోధనల ద్వారా ప్రభావం చూపడంలో ఐఎస్‌బీ నిరూపిత ట్రాక్ రికార్డు కలిగి ఉంది. రాష్ట్ర ఆరోగ్య అధికారులకు శిక్షణ ఇవ్వడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టడీస్ నిర్వహించడం వంటి అంశాలలో వారి సహకారం చాలా విలువైనది. మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ నిజంగా ఒక ఆకాంక్ష మరియు ఆశయాల ప్రతీక. ఇది కేవలం ఒక భవనం కాదు, దూరదృష్టి కలిగిన ఫిలాంత్రఫీ ద్వారా నిర్మించబడిన లెర్నింగ్ గేట్వే. మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ మద్దతు కేవలం దానం మాత్రమే కాదు, జ్ఞానం, నాయకత్వం మరియు సమిష్టి ప్రగతిపై విశ్వాసానికి ప్రతీక. ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిళ్ళుట్ల మాట్లాడుతూ: "ఈ సెంటర్ ద్వారా బిజినెస్ ఎడ్యుకేషన్ స్థాయిని మరింతగా పెంచి, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కి ఉన్నతమైన లెర్నింగ్ అనుభవాన్ని అందించనున్నాం. ఫిలాంత్రఫీ మరియు ఎడ్యుకేషన్ భాగస్వామ్యం కలిస్తేనే భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దగలిగే వేదికలు రూపుదిద్దుకుంటాయి."మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా పలు విద్యాసంస్థలను నిర్మించడంలో తోడ్పాటును అందించింది. ఐఎస్‌బీ హైదరాబాద్‌లోని ఈ సెంటర్ భవిష్యత్ తరాల విద్యార్థులు మరియు నాయకులకు ఉపయోగపడనుంది.

# బుడగ జంగాల కాలనీలో విషపురుగుల సంచారం

**-పట్టించుకోని అధికారులు**
**-ఆందోళన వ్యక్తం చేసిన అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్**

**తాండూర్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి: –** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలోని బుడిగ జంగాల కాలనీలో విషపురుగులు(పాములు) సంచరిస్తున్నాయని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ గుర్తు చేశారు. శనివారం రోజు బుడిగా జంగం కాలనీ లో విషపురుగు రావడం గమనించడంతోనే ప్రమాదం నుండి తప్పించుకోగమని చెప్పారు. ఇక్కడ వీది దీపాలు కూడ వేయడం లేదన్నారు. కాలనీలో పారిశుధ్య పనులు స్తంభించి పోవడంతోనే ఇలా విషపు రుగులు వస్తున్నాయని చెప్పారు. ఇట్టి విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న వినిపించుకోవడంలేదని చెప్పారు. వెనుకబడిన బుడగ జంగాల కాలనీలోకి ఎవరు అధికారులు కూడా రాకపోవడం మేం చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. పసిపిల్లలు ఆరు బయట రాత్రి వేళలో తిరగడంతో విష పురుగులతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిదంగా దోమల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు.



## శంషాబాద్ మున్సిపాలిటీ ప్రకాష్ నగర్ కాలనీలో లడ్డు వేలంపాటలో మొదటి 2.07 లక్షలకు మోహన్‌రెడ్డి కైవసం

**రెండవ లడ్డు వేలం పాటలో 1.12 లక్షలకు నర్సింలు గౌడ్ కైవసం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ ప్రకాష్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమర్జనం సందర్భంగా శుక్రవారం మొదటి లడ్డు వేలం పాటలో 2 లక్షల 7 వేలకు మోహన్ రెడ్డి కైవసం చేసుకోగా రెండవ లడ్డును 1 లక్ష 12 వేలకు నర్సింలు గౌడ్ కైవసం చేసుకున్నారు లడ్డు కైవసం చేసుకున్న వారికి కాలనీ అసోసియేషన్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి పర్వతాలు, బండి శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్ నగర్ అధ్యక్షులు బద్దం మోహన్ రెడ్డి, ఈశ్వరయ్య, సుధాకర్ రెడ్డి, సుదర్శన్, రాజేందర్ గౌడ్, నాగార్జున, శివారెడ్డి, నర్సింహులు గౌడ్, సంతోష్ రెడ్డి, బండ్ల శ్రీనివాస్ యాదవ్, నర్ర గిరి తదితరులు పాల్గొన్నారు.

## సౌజన్య కాలనీలో 2 లక్షల 5 వేలకు లడ్డు వేలం.



**సికింద్రాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సౌజన్య కాలనీ గణేష్ మండపంలో కమిటీ సభ్యులు శుక్రవారం లడ్డు వేలం పాట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆధ్యంతం ఎంతో ఉత్కంఠగా సాగిన ఈ బహిరంగ వేలం పాటలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా ఎన్‌ఎల్‌ఎన్‌రెడ్డి అనే భక్తుడు 2లక్షల 5వేలకు గణపతి లడ్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బాజా భజంత్రీల నడుమ గణపతి లడ్డును అందజేశారు. ఈ వేలం పాటలో మర్రి లక్ష్మణ్ రెడ్డి,రాయల కుమార్ గౌడ్,నరేందర్ రెడ్డి,గూడ శ్రీనివాస్ రెడ్డి,సుభాష్ రెడ్డి,సంతోష్,వివేక్,సుభాష్ రెడ్డి,సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ రాళ్లగూడ బిసి హాస్టల్ లో జరిగిన లడ్డూ వేలం పాటలో 1.32 లక్షలకు పానుగంటి నర్సింహా కైవసం

**రెండవ లడ్డును వేలంపాటలో 85 వేలకు మల్లారెడ్డి కైవసం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు రాల్లగూడ బిసి హాస్టల్ లో నవోదయ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన వినాయకుని లడ్డూ వేలం పాటలో భాగంగా శుక్రవారం పోట పోటీలో పానుగంటి నరసింహ 1 లక్ష 32 వేలకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా రెండవ లడ్డును వేలంపాటలు 82 వేల రూపాయలకు మల్లారెడ్డి కైవసం చేసుకున్నారు. లడ్డూలను వేలంపాటలో కైవంశం చేసుకున్న వారికి నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నవోదయ యూత్ అసోసియేషన్ నాయకులు, వినాయక సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం





**యాలాల్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి**యాలాల మండల పరిధిలోని సంఘం కుర్దు గ్రామంలో మూడో వార్డులోని ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పదో రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామంలో ప్రతి ఒక్కరు పూజలో పాల్గొని గణనాథుని దగ్గర నిర్వహించిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ 11 రోజు నిమజ్జనం సందర్భంగా 10 రోజు అన్నదాన కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని మరుసటి రోజు వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు గ్రామస్తులంతా నిమజ్జనానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జి లాలు ముదిరాజ్ అరుణ్ కుమార్ ప్రశాంత్ మాధవ్ శీను తదితరులు పాల్గొన్నారు

## సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్న గ్రామ పాలన అధికారులు

### -జిల్లా నుండి మూడు బస్సులు జండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి):** గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా అందుకోనున్నారని, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారము ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైటేక్స్, మాదాపూర్ నందు గ్రామా పాలన అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139 మంది అభ్యర్థులు, నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలు దేరారని అయన తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగసముందర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత



**ధారూర్ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి)** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన నాగసముందర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత కు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,తెలంగాణ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసనసభ సభ్యులు కాలే యాదయ్య,రామ్మోహన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి చేతుల మీదుగా అవార్డును సరిత ప్రాథమిక పాఠశాల నాగసముందర్. తాను చేసిన విశిష్ట సేవలకుగాను అధికారులు గుర్తించి,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సరిత సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగ రెడ్డి,ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ తాను ఇంకా ఎన్నో ఉత్తమ,ఉన్నతమైన స్థాయికి ఎదిగాలని తెలిపారు.



# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం



**దౌల్తాబాద్,సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వయసు తగ్గ తరగతిలో చేర్పించడం, బడి బయటి పిల్లలను బడికి తీసుకురావడంలో కృషి చేయడం, గ్రామంలో డ్రాపౌటు స్థాయి తగ్గించడం, విద్యార్థులకు బోధనాభ్యసన సామాగ్రి వినియోగించి అర్థవంతంగా బోధించడం, బోధన అభ్యసన కృత్యాలు విద్యార్థుల వయస్సుకు, వారి స్థాయికి తగ్గట్టుగా తయారుచేసి ఆశించిన రీతిలో విద్యార్థులు అభ్యసన ఫలితాలు రాబట్టేలా కృషి చేసినందుకుగానుదౌల్తాబాద్ మండలం కేంద్రంలోని పీఎం శ్రీ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల నందు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు రేణుక ని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయురాలు రేణుక నీ సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకం కావాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సందేహాలు నివృత్తి చేస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల విద్యాధికారి వెంకటస్వామి ఉపాధ్యాయులు భీమ్ రెడ్డి, సాయిలు గౌడ్, శానమ్మ, భీమప్ప, వెంకటేశం, చంద్రశేఖర్,ఎం ఐ ఎస్ రామకృష్ణ, నరేందర్, నారాయణ తదితరులు పాల్గొని అభినందించారు.

# ఐసిడిఎస్ నిర్వీర్యానికి ప్రభుత్వాల యత్నం ::



### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య

**కొడంగల్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీ ప్రైమరీ విద్య పేరుతో ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు, శుక్రవారం కోడంగల్ లోని కాడ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు, ఆయా లతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఐసిడిఎస్ బాధ్యత వహించేదని ఇప్పుడు తీసుకొస్తున్న జాతీయ విద్యా విధానం ఎన్ ఈపీలోకి రాష్ట్ర ప్రభుత్వం మార్చిందన్నారు, ఈ విద్యా విధానం అమలు చేస్తున్న సందర్భంలో సంబంధం ఉన్న అంగన్వాడీ టీచర్స్, కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు కూడా జరపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలలో కాకుండా, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని, విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలన్నారు, విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని వీరికి అదనంగా చెల్లించాలన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిర్ణయం సరైంది గా లేదన్నారు, ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతుందన్నారు, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐసిడిఎస్ ని నిర్వీర్యం చేయడం సరైంది కాదన్నారు, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని ఇది ఐసిడిఎస్, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు, ప్రభుత్వ విద్యా స్థానంలో కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకరమైన చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించామని పరిష్కారం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు, ప్రీ ప్రైమరీ ద్వారా రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు, ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ పాఠశాలలో నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు మొత్తం ఖాళీ అవుతారన్నారు, పౌష్టికాహారం పంపిణీ కోసం మొబైల్ అంగన్వాడి సెంటర్లను ఇప్పటికే తీసుకువచ్చిందన్నారు, గతంలో నగదు బదిలీ , ప్యాకెట్ ఫుడ్ పేరుతో ఐసిడిఎస్ ను వదిలించుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారన్నారు, ఇప్పుడు కొత్త రూపంలో ఐసిడిఎస్ ను వదిలించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయటం సరైనది కాదన్నారు, ఐసిడిఎస్ 50 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించే విషయంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక మన్ననలు ఈ సంస్థ పొందిందన్నారు, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ పనులను రద్దు చేయాలన్నారు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుకన్య. అరుణ. జీవనజ్యోతి. నర్సింగమ్మ. పద్మ. చంద్రకళ. యాదమ్మ. విజయలక్ష్మి. బోంరాస్ పేట్. దౌల్తాబాద్. కొడంగల్. దుద్యాల మండలాల అంగన్వాడీ టీచర్లు. ఆయాలు ఉన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు :



**కొడంగల్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జామే మజ్జిద్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా ముస్లిం స్మశాన వాటికలో ముస్లిం సోదరులు మొక్కలు నాటారు. సాయంత్రం వేళలో పట్టణంలోని మక్కా, జామే మస్జిద్లలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో...వినాయక అన్నప్రసాదంలో పాల్గొన్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్‌కృష్ణ



**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** రూపపేట్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్‌కృష్ణ విచ్చేయడం గ్రామ ప్రజలకు ఆనందాన్ని కలిగించిందని హనుమాన్ యువసేన సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈకార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు రూపపేట్ గ్రామ యువత, హనుమాన్ యువసేన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అధికారుల సమక్షంలో యువత సమన్వయంతో భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదం పంపిణీ జరిగింది. ఈ వేడుకలో ఐక్యత, భక్తి ప్రతిభించాయి. డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్‌కృష్ణ యువత సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దారితీస్తాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన హనుమాన్ యువసేన, రూపపేట్ గ్రామ యువత ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.

## అర్హులైన రైతులు ఎన్,ఎఫ్,బి, ఎస్,పథకం కు దరఖాస్తులు చేసుకోవాలి

### - కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ జె, నర్సింలు



**ధారూర్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** ఎన్,ఎఫ్,బి, ఎస్, పథకంలో 19 సంవత్సరాల నుండి 50, సంవత్సరాలలోపు వయసు కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవ చ్చని దరఖ ాస్తు చేసుకున్న దరఖ ాస్తుదారునికి రైతు భీమా వచ్చి ఉండకూడదు. 12:04: 2017 .నుండి ఇప్పటి వరకు నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిట్ స్కీమ్,క్రింద రైతు మరణించిన కుటుంబానికి 20000 .రూపాయలు వస్తాయని కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ జె,నర్సింలు. తెలిపారు .దరఖాస్తుదారులు డెత్ సర్టిఫికెట్,కులం ఆ దాయం, ఫ్యామిలీ మెంబర్, నో అబ్జె క్షన్ సర్టిఫికెట్ జత చేసి తాహసిల్దార్ కార్యాల యంలో అందించాలని ఎలాంటి సమస్యలు ఉన్న కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ 94909 00800 కు ఫోన్ చేసి సోమవారం నుండి శనివారం వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఏడు వరకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కిసాన్ మిత్ర జిల్లా కోఆ ర్డినేటర్ జె,నర్సింలు. అన్నారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారు

### - రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):** తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని, తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారము జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కల్లెక్టరెట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన్న సమావేషానికి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యాయులు కష్టపడి వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ఖజానా పరిస్థితులు మెరుగైన తరువాత ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్తాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్తానం ఉపాధ్యాయులదే నని, మాడల్ స్కూల్స్ గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో ఉత్తమ ఉపద్యాయులుగా 50 మందికి సన్మానం అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. ఎస్సి, ఎస్ టి, బిసి, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే మఖ్యమని , ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక తో పాటు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకా దేవి, మండల విద్యాదికారులు, ప్రదాన ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిఎస్టీ తగ్గించి పేద ప్రజలకు గిఫ్ట్ ఇచ్చిన కేంద్రం

### - బీజేపీ కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్05(ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు వినియోగించే వస్తువులకు జిఎస్టీ తగ్గించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిఫ్ట్ ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి అన్నారు. జిఎస్టీ తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచుకోవడానికి దోహద పడుతుందన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఆర్ పి చౌరస్తా వద్ద వికారాబాద్ బీజేపీ మండల శాఖ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి మాట్లాడుతూ.... సామాన్యులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం జిఎస్టీని తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు స్లాబ్ లుగా ఉన్న జిఎస్టీని రెండు స్లాబ్ లు గా మార్చడం ఎంతో మంచిదన్నారు. అదే విదంగా కొన్ని వస్తువుల మీద ఉన్న జిఎస్టీని మొత్తం తీసివేసిందన్నారు. జిఎస్టీ తగ్గించడం వల్ల బడుగు బలహీన వర్గాలను ఉన్నత స్థితిలోకి తీసుకురావడం కోసం ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ముఖ్యమని అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక విప్లవత్మకమైన మార్పులు తీసుకువచ్చింది పీఎం నరేంద్ర మోడీ అని తెలిపారు. అదే విధంగా తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, స్థానిక సంస్థ ఎన్నికలో బీజేపీని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ బస్వలింగం, మాజీ కౌన్సిలర్ శ్రీదేవి, మాజీ సర్పంచులు విజయ్ రాజు, వెంకటయ్య, బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ ,శ్రీశైలం, మండల కార్యదర్శులు యాదగిరి, మహిపాల్, వివిధ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చండి

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన దేవరంపల్లి గ్రామస్తులు

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్05( ప్రజా జ్యోతి):** త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని మొమిన్ పెట్ మండలం దేవరంపల్లి గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు కోరారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్పల్లి మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి, దేవరంపల్లి గ్రామస్తులు కలిసి విన్నతి పత్రం అందజేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు త్రిబుల్ ఆర్ సమస్య వివరిస్తూ... దేవరంపల్లి గ్రామంలోని పట్టా భూమిలో నుంచి త్రిబుల్ ఆర్ పోవడం ద్వారా చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టం జరుగుతుందని, దేవరంపల్లి గ్రామంలో కేవలం వ్యవసాయ ఆధారిత గ్రామమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వివరించారు. అలాగే దేవరం పల్లి, చిమల్ దరి రెండు గ్రామాల మధ్య త్రిబుల్ ఆర్ వెళ్తే ప్రభుత్వ భూములు ఉంటాయని, అందువల్ల త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని కోరారు. ప్రజలకు మేలు జరిగేలా చూస్తామని, ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని స్పీకర్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి గ్రామస్తులు ఉన్నారు.

